www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 08 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08



# పకడ్బందీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ

## కౌంటింగ్ ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ , అక్షిత ప్రతినిధి : ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కౌంటింగ్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీలలో ఈ నెల 13న నిర్వహించనున్న మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ సహాయకులు తదితర సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపులో పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు అవగాహన కల్పించారు. బ్యాలెట్ పత్రాల ఓట్ల లెక్కింపు విధానం, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై మాస్టర్ ట్రైనర్ గోపాల్ నాయక్ శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ సిబ్బంది అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ..మిగతా 2లో



# హస్తం మన నేస్తం

## మంత్రి సీతక్క

### ఇబ్రహీంపట్నంలో మహిళా ఆత్మీయ సమ్మేళనం

### ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క



రంగా రెడ్డి, అక్షిత ప్రతినిధి : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం కేంద్రంలోని శాస్త గార్డెన్ లో శనివారం రోజు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మహిళ ఆత్మీయ సమ్మేళనంకి ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ దినదినా భివృద్ధి చెందుతుందని, ధనిక రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేసిండు అని, బి ఆర్ ఎస్ – బీజేపీ నాయకులు చీకటి ఒప్పందలు కుదుర్చుకుని ముఖ్యమంత్రి పై ప్రభుత్వం పై అబద్దలను ప్రచారం చేస్తున్నారు అని అన్నారు. ప్రతిపక్షాలు ..మిగతా 2లో

# రోగులకు ఇబ్బందులుండొద్దు

## మౌలిక వసతులు కల్పించాలి: కలెక్టర్ చంద్రశేఖర్



నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఇబ్బంది లేకుండా వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. శనివారం దేవరకొండ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఔట్‌పేషెంట్ విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులు, ఎమర్జెన్సీ విభాగం, లేబొరేటరీ, ఫార్మసీ, ప్రసూతి విభాగం ఎస్ ఎన్ సి వి వార్డు భోజనశాల, స్టోర్ రూమ్ తదితర సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. విధుల్లో ఉన్న నర్సులు, డాక్టర్లతో మాట్లాడి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి ..మిగతా 2లో

# పేదల ప్రగతి కాంగ్రెస్ లక్ష్యం

## మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, అక్షిత ప్రతినిధి : హుస్నాబాద్ ఎమ్మెల్యే అయిన తరువాత నిరంతరం మీకు అందుబాటులో ఉండేవాడిని ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళా సంఘాలు వడ్డీలేని రుణాలు, సన్న బియ్యం,రేషన్ కార్డులు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి ఓటు వేసి గెలిపించండి. మీరు అడిగిన విధంగా బుడగ జంగాల కమిటీ హాల్ పూర్తి చేస్తాం. రేషన్ షాపు ఏర్పాటు చేస్తాం. అంగన్వాడి ఏర్పాటు చేస్తాం మంత్రి ..మిగతా 2లో

## పకడ్బందీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ



**మొదటి పేజీ తరువాయి...**
మాట్లాడుతూ.. వార్డు వారీగా ఓట్ల లెక్కింపు పకడ్బందీగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు రోజున ఉదయం 6 గంటలకల్లా సిబ్బంది తమ తమ కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వార్డు వారీగా ఏర్పాటు చేసిన టేబుళ్ల వద్ద పోటీ చేస్తున్న అభ్యర్థుల పార్టీల గుర్తుల ప్రకారం బాక్సులను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి 25 ఓట్ల లెక్కింపుతో ఒక కట్టగా తయారు చేసి, చెల్లిన ఓట్లను మాత్రమే పోలైన ఓట్లను సంబంధిత అభ్యర్థి గుర్తు ఉన్న బాక్సుల్లో వేయాలని కలెక్టర్ తెలిపారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభించి, అనంతరం పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా బ్యాలెట్ బాక్సులను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేయాలని సూచించారు. చెల్లని ఓట్లను గుర్తించి ప్రకటించే పూర్తి బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిబంధనల మేరకు సాగాలని కలెక్టర్ ఆదేశించారు. శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రగతి కాంగ్రెస్ లక్ష్యం



**మొదటి పేజీ తరువాయి...**
తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నాకు అత్యంత ఆప్తులు ఆ అంటే పలికే శాసన సభ్యులు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంకి ఇప్పటికీ 10 వేల కోట్లు ఖర్చు అయింది.పని చేసే నేత పనిని చూసి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి గతంలో అనిత 4 వ వార్డులో పని చేశారు. అక్కడ అభివృద్ధి దూరమయ్యారు ఇప్పుడు ఇక్కడ 18వ వార్డు ఆమె పోటీ చేస్తున్నారు. ఆమెనుభారీ మెజారిటీ తో గెలిపించండి.కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించండి మీరు అడిగిన అంగన్వాడి, కమ్యూనిటీ హాల్,రేషన్ షాపు వస్తుంది.

రేషన్ కార్డులు వచ్చాయి. సన్న బియ్యం ఇస్తున్నాం.అనిత చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.

హుస్నాబాద్ ఎమ్మెల్యే అయిన తరువాత నిరంతరం మీకు అందుబాటులో ఉండేవాడిని ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళా సంఘాలు వడ్డీలేని రుణాలు, సన్న బియ్యం,రేషన్ కార్డులు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి ఓటు వేసి గెలిపించండి.మీరు అడిగిన విధంగా బుడగ జంగాల కమిటీ హాల్ పూర్తి చేస్తాం. రేషన్ షాపు ఏర్పాటు చేస్తాం.అంగన్వాడి ఏర్పాటు చేస్తాం.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ

నాకు అత్యంత ఆప్తులు ఆ అంటే పలికే శాసన సభ్యులు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంకి ఇప్పటికీ 10 వేల కోట్లు ఖర్చు అయింది.పని చేసే నేత పనిని చూసి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి గతంలో అనిత 4 వ వార్డులో పని చేశారు.. అక్కడ అభివృద్ధి దూరమయ్యారు ఇప్పుడు ఇక్కడ 18వ వార్డు ఆమె పోటీ చేస్తున్నారు. ఆమెను భారీ మెజారిటీతో గెలిపించండి.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించండి మీరు అడిగిన అంగన్వాడి, కమ్యూనిటీ హాల్,రేషన్ షాపు వస్తుంది. రేషన్ కార్డులు వచ్చాయి.సన్న బియ్యం ఇస్తున్నాం.అనిత చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.

# హస్తం మన నేస్తం



**మొదటి పేజీ తరువాయి...**
అబద్దలానే అస్త్రాలుగా వాడుతున్నాయి అని అన్నారు. అభివృద్ధి మీదనే మా ఆరాటం అని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పై చిత్తశుద్ధి తో ఉంది అని అన్నారు.
అప్పుల రాష్ట్రంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నాము అని అన్నారు.
ప్రజలు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి అని అన్నారు.
10 సంవత్సరకాలంలో ఃఖీ చేసింది ఏమిలేదు... ఇబ్రహీంపట్నం లో కనీసం ఒక ప్రభుత్వ ఆసుపత్రిని కూడా కట్టించలేక పోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు.
కూని ఆపరేషన్ తో ఆడబిడ్డల ప్రణాలను బలితీసుకున్నారు.ప్రజాపాలనలో, ఎమ్మెల్యే రంగన్న కృషి తో నేడు ఇబ్రహీంపట్నం లొ 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కాబోతుంది అని తెలిపారు.
కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండండి అభివృద్ధి కి బాటలు వేయండి.కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశాము.మహిళలకు వడ్డి లేని రుణాలను ఇచ్చి వడ్డీలు ప్రభుత్వం బ్యాంకులకు కడుతుంది.మహిళలకు చక్కటి చీరలను ఇచ్చాము. పేదవాడి సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్లతో నెరవేర్చము.ఇందిరమ్మ ఇండ్లకు 5లక్షలతో పాటు మహిళా సంఘాలతో ముందుగానే 2 లక్షలవరకు రుణాలను ఇప్పిస్తున్నాం అని అన్నారు.
కెసిఆర్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, రాష్ట్ర మహిళా నాయకులు,జిల్లా మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# రోగులకు ఇబ్బందులుండొద్దు

**మొదటి పేజీ తరువాయి...**
తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉన్న బెడ్లు, ఆక్సిజన్ సౌకర్యం, వైద్య పరికరాల పని తీరును పరిశీలించారు. ఆస్పత్రి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఎవరెవరు లీవ్ లో ఉన్నారు ? ఎవరెవరు హాజరయ్యారని? సూపరింటిండెంట్ ను అడిగి తెలుసుకున్నారు .ఎమర్జెన్సీ వార్డులోని రోగులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. పెద్దబాయి తండాకు చెందిన బలరాం తో మాట్లాడుతూ ఆరోగ్యం ఎలా ఉంది? ఏమైంది ?హాస్పిటల్ కి ఎందుకు వచ్చారని అడగగా జ్వరంతో హాస్పటల్ కు వచ్చానని ఆస్పత్రి వైద్యులు సిబ్బంది బాగానే చూసుకుంటున్నారని చెప్పారు. జనరల్ వార్డు ఫిమేల్ కాన్పుల వార్డు తిరిగి హాస్పటల్ సౌకర్యాలు ఏ విధంగా అందుతున్నాయని ప్రజల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా? డాక్టర్లు ఇబ్బంది పెడుతున్నారా? మందులు సరిగా ఇస్తున్నారా? మంచిగా చూసుకుంటున్నారా? అని అడిగారు. హాస్పెటల్ లో సౌకర్యాలు మంచిగా కల్పిస్తున్నారని చెప్పారు. కాన్పుల వార్డులో భోజనం ఎలా ఉందని,



మంచిగా పెడుతున్నారా? గుడ్డు పెడుతున్నారా? డాక్టర్లు ఎన్నిసార్లు చూస్తున్నారు? చిన్న పిల్లలకు దోమలు కుట్టకుండా కిటికీలను మూసివేయాలని బాత్రూం కూడా శుభ్రంగా ఉంచాలన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ కిచెన్ పరిశీలించారు.వంటలు వండే వంట సామాగ్రి నూనె కారం అల్లం కందిపప్పులు పసుపు అన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని చెప్పారు. ఆస్పత్రి సిబ్బందికి సెలవులు ఆన్లైన్లో చేసుకోవాలని అందరూ బయోమెట్రిక్ వాడాలని ఆన్లైన్ ద్వారానే సెలవులు పొందాలని ఆఫ్లైన్ ద్వారా పొందే అవకాశం లేదన్నారు.ఐసియూ వార్డును జనరల్ వార్డును సపరేట్ చేయాలి ఐసి యూ వార్డును జాగ్రత్త వాడండి మందుల కొరత లేకుండా మూత్ర శాలలు శుభ్రంగా ఉంచలన్నారు ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు.
ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని, రోగులు మరియు వారి సహాయకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ముఖ్యంగా గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎమర్జెన్సీ కేసుల్లో నిర్లక్ష్యం లేకుండా తక్షణ చికిత్స అందించాలని ఆదేశించారు.
ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ,ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ రవి ప్రకాష్, డాక్టర్ శంకర్, డాక్టర్ మోతిలాల్, నర్సింగ్ సూపర్డెంట్ అంబాదేవి కలెక్టర్ వెంట ఉన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY




# పాత పనులకు కొత్త రంగులు

### కాంగ్రెస్ తీరిలా

### బిఆర్ఎస్ యువనేత, కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ విమర్శ

### 15వ వార్డులో జోరుగా కుందుటి మహేశ్వరి నరేందర్ ప్రచారం



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ లేదని, గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన పనులనే ఇప్పుడు కొత్తగా చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ యువనేత రవీందర్ యాదవ్ విమర్శించారు. శనివారం 15వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కొందుటి మహేశ్వరి నరేందర్ మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మోసపూరిత పాలనను ప్రజలు గమనిస్తున్నారని, మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పేలా ప్రజలు నిర్ణయం తీసుకుపోతున్నారని ఆయన వివరించారు. కాంగ్రెస్ మోసపూరిత పథకాలతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. షాద్నగర్ మున్సిపల్ పీఠం మరో మారు టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని అన్నారు. ఈ వార్డు లో ఉన్న మా పార్టీ అభ్యర్థి ఇప్పటికి రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా చేసిన అనుభవం ఉందని, ఆ అనుభవంతో వార్డు ను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని ఆయన ప్రజలకు వివరించారు.


**వార్డు ఏదైనా.. అభివృద్ధి ఒక్కటే మా లక్ష్యం మున్సిపల్ మాజీ చైర్మన్**

ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్ మాట్లాడుతూ, పదవులు ఉన్నా లేకపోయినా తమ లక్ష్యం ఎప్పుడూ ప్రజల సేవ, అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ?వార్డు పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ?గతంలో తాము చేపట్టిన అభివృద్ధి పనులే మహేశ్వరి నరేందర్‌ను గెలిపిస్తాయని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి, అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్,

### ఈ నెల 9 నుండి ఆన్లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి



**నాగర్ కర్నూల్ , అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనల ప్రకారంగా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026?28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ తెలిపారు.

ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఒరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

మీడియా యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.

జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.

## సమ్మె కరపత్రం ఆవిష్కరణ




**వరంగల్, అక్షిత బ్యూరో:** ఫిబ్రవరి 12 వ జరిగే దేశవ్యాప్తంగా సమ్మె కు సంబంధించిన కరపత్రం మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ , ఎంప్లాయీస్ యూనియన్ (సీ ఐ టి యు)ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ,26000 కనీస వేతనం ఇవ్వాలని,ఔట్సోరింగ్ రద్దు చేసి,పర్మనెంట్ చేయాలి, దహన సంస్కారాల కు 30000 ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సింగరపు బాబు, జన్ను ప్రకాష్ ,సింగరపు కృష్ణ, ఎస్ శ్యామ్, బొజ్జ రాజు, ఆర్ సాంబయ్య జలగం కుమార్, ఆర్ భిక్షపతి,కొమ్ము. దాసు, బొజ్జా సతీష్,ధనలక్ష్మి, రాధ, తదితరులు పాల్గొన్నారు

## సొంత ఊరుకు కొంత ఉపకారం

### గడ్డం నాగలింగమ్మ, లక్ష్మయ్య జ్ఞాపకార్థం ప్రథమ చికిత్స శిబిరం

### ముఖ్య అతిథులుగా సర్పంచ్ యమునా లింగరాజు ఉప సర్పంచ్ మల్లికార్జున్






**అక్షిత న్యూస్ మునగాల:** మునగాల మండలం జగన్నాధపురం గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమమే లక్ష్యంగా గడ్డం నాగలింగమ్మ, లక్ష్మయ్య జ్ఞాపకార్థం ప్రథమ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు ఈ శిబిరాన్ని గడ్డం వెంకటేశ్వర్లు, ( ఆర్ఎంపి)కళావతి ఆధ్వర్యంలో విజయవంతంగా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య సేవలు పొందారువైద్యులు రక్తపోటుషుగర్, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ యమునా లింగరాజు, ఉప సర్పంచ్ వర్ధనాల మల్లికార్జున్ హాజరై మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు నిర్వాహకులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు

ఈ శిబిరం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాల్గొన్న వారు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ కే ఖాదర్ గౌస్ నాగుల్ మీరా భాస్కర్ నరేష్ ఎల్లావుల మల్లయ్యగ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై విరుచుకుపడిన డీసీసీ అధ్యక్షులు

**బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కబ్జాలే తప్పా అభివృద్ధి చేసిందేమిలేదు**

**కాంగ్రెస్ ను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం**

**ఎన్నికల ప్రచారంలో వజ్రేష్ యాదవ్**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఆస్తులు పెంచుకున్నారే తప్ప అభివృద్ధి చేసింది మాత్రం ఏమీ లేదని మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శనివారం మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని పొన్నాల్, ఉద్దేమర్రి, ఆద్రాస్ పల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏం అభివృద్ధి చేశారని ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. 10 సంవత్సరాల పాలనలో కబ్జాలే తప్ప చేసింది మాత్రం ఏమీ లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థుల నుండి భూములు తీసుకొని మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయిస్తున్నారని తెలిపారు. ఎక్కడ చూసినా సొంత పైసలతో కుల సంఘాలకు పైసలు ఇచ్చిన, రోడ్లు వేయించిన, గుడులు కట్టించిన అని చెప్తున్న మల్లారెడ్డి వారి ప్రభుత్వ హాయంలో ఈ పనులు ఎందుకు చేయలేదని, సొంత పైసలు ఎందుకు పెట్టావని ఎద్దేవా చేశారు. పది సంవత్సరాల పాలనలో సన్న బియ్యం, ఉచిత కరెంట్, పేద ప్రజలకు ఇండ్లు ఎందుకు ఇవ్వలేదన్నారు. ఎన్నికలు వస్తేనే మల్లారెడ్డికి ప్రజలు గుర్తుకు వస్తారని అన్నారు. శామీర్ పేట్ లోని 30 పడకల ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రి గా మార్చేందుకు ఎందుకు కృషి చేయలేదన్నారు. ప్రభుత్వ కాలేజీలు తీసుకువచ్చి పేద విద్యార్థులకు ఉచిత విద్య ఎందుకు ఇప్పించలేదన్నారు. పేద ప్రజలు వైద్యం కోసం మీ ఆస్పత్రికి రావాలని, విద్య కోసం నీ కాలేజీలకే రావాలని ఆస్పత్రిలు, కాలేజీలు కట్టుకున్నాడని మల్లారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండేలా రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఓ ఫంక్షన్ హాల్ కట్టిస్తామని చెప్పారు. నాకు ఎలాంటి అహంకారం లేదని, నేను మూడుసార్లు ఓడినా ఇలానే ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ జైపాల్ రెడ్డి, హజ్ కమిటీ మెంబర్ ముజిబుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో నేడు ఘనంగా బాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం..

**లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో క్రీడా సంబరం..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో మియాపూర్‌లో భారీ బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించబడుతోంది. క్రీడల పట్ల యువతకు ఆసక్తిని పెంపొందించడం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంటు ఆదివారం ఉదయం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రారంభం అవుతుంది. అనంతరం పోటీలలో గెలిచిన విజేతలకి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ల చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరుపబడును. టోర్నమెంట్ వివరాలు:నిర్వాహకులు ప్రసాద్స్ ఫౌండేషన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ నేతృత్వంలో జరుగుతాయి.

వేదిక: ఫ్రెండ్స్ బాడ్మింటన్ కోర్టు, శ్రీ ఆరోబిందో కాలనీ, జె పి నగర్, మియాపూర్, హైదరాబాద్. ఈ క్రీడా పోటీలకు స్థానిక యువత, బాడ్మింటన్ క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి టోర్నమెంట్ లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు తెలియజేశారు.

## 12న దేశవ్యాప్త సమ్మె

**యాంకి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులతో పాటు టియుసిఐ పోస్టర్ ను ఆవిష్కరించిన..టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.అరుణ్ కుమార్**




**మక్తల్, అక్షిత ప్రతినిధి :** నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని యాంకి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద టి.యు.సి.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.అరుణ్ కుమార్ ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా టి.యు.సి.ఐ సంఘంలో ఉన్న కార్మికవర్గం అందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొనాలని టి.యు.సి.ఐ సమ్మె పోస్టర్లు యాంకి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు టి.యు.సి.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.అరుణ్ కుమార్ గ్రామపంచాయతీ వర్కర్లతో పాటు ఆవిష్కరించండం జరిగింది. ఈ సందర్భంగా

పి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాల్ని హక్కుల్ని హరించడానికి,కుదించడానికి రద్దు చేయడానికి పూనుకున్న బిజెపి పార్టీ విధానానికి వ్యతిరేకంగా ఉద్యోగులు కార్మికులు ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి పెట్టుబడుదారులకి దాసోహం అయ్యారని ఎద్దేవా చేశారు. గత 11 సంవత్సరాలుగా బీజేపీ పార్టీ రైతంగానీ,కార్మికులను,ప్రజలను వంచించిందని ఎద్దేవా చేశారు. కావున సమ్మె రోజు అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్నం శీను, ఉప్పరి నవీన్, ఎల్లప్ప, ఆనంద,ఆజప్ప తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లలో చేయని అభివృద్ధి రెండేళ్లలో చేశాం

**మహబూబ్‌నగర్ నగరం బోయపల్లి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** కాంగ్రెస్ పార్టీతోనే నగర సమగ్ర అభివృద్ధి సాధ్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బోయపల్లిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 16వ డివిజన్ అభ్యర్థి వి. సుజాత కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నగర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మహబూబ్‌నగర్ అభివృద్ధి గాడిలో పడిందని, ఈ సమయంలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా భారీ నష్టం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండు సంవత్సరాల్లో అద్భుతంగా సాధించామని, మహబూబ్‌నగర్‌ను మహానగరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. హైదరాబాద్, వరంగల్ తరహాలో మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన ఆయన, నగరం అభివృద్ధి చెందితే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, మహబూబ్‌నగర్ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు ఆయన సావిత్రి భాయి పూలే, జ్యోతి రావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, నాయకులు మోతిలాల్, శరత్, అబ్దుల్ హక్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అందె మోహన్‌కు ఓటు.. అభివృద్ధికి చోటు

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి**

**14వ వార్డులో ఇంటింటి ప్రచారం**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** నిరంతరం ప్రజల మధ్యనే ఉండి సేవలు అందించే యువనేత అందెమోహన్ కు మీరు వేసే ఓటు వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడుతుందని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు. శనివారం షాద్నగర్ పట్టణంలోని 14 వ వార్డులో ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. వార్డులో ఇలాంటి సమస్య ఉన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అందెమోహన్ పరిష్కరిస్తారని, ఎప్పటికీ అందుబాటులో ఉంటాడని తెలిపారు. అందమోహన్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. రంగారెడ్డి జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షుడు పులిమామిడి రాజేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కార్యదర్శి నరేందర్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు నిడదవెల్లి ఆమేన్, గుండాల అనిల్, నందిగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటాచారి, కొత్తూరు మండల అధ్యక్షుడు శివ గౌడ్, చౌదరిగుడా మండల అధ్యక్షుడు కుమార్, నందిగామ మండల ఉపాధ్యక్షుడు హరీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రదీప్, ఇసాక్,రాజేష్ రాహుల్, వంశీ, ఫిరోజ్, సచిన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ఓటమి భయంతోనే కాంగ్రెస్ అరాచకాలు

**బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు, బెదిరింపులు**

**అరాచక కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలి**

**రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే**

**మిర్యాలగూడ పురపీఠంపై గులాబీ జెండా ఎగురాలి**

**మాజీ ఎంపి బడుగుల, మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, రంగారెడ్డి**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని రాజ్యసభ మాజీ పార్లమెంటు సభ్యుడు, మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. శనివారం మిర్యాలగూడ మునిసిపల్ 3, 8, 9, 10వ వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు మాట్లాడుతూ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టినా బెదిరింపులకు పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని కిడ్నాప్ చేశారు. మేడ్చల్ నియోజకవర్గం అలియాబాద్‌లో దళిత నాయకుడిపై కాంగ్రెస్ గూండాలు దాడికి పాల్పడ్డారు. ఓటమి భయంతో కాంగ్రెస్ ఇలాంటి నీచ రాజకీయాలకు దిగుతున్నది. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు, బీఆర్ఎస్ – సీపీఎం బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటేసి అరాచక కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడుదామన్నారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. మిర్యాలగూడ పురపీఠంపై గులాబీ జెండా ఎగురవేద్దామని ఓటర్లను కోరారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, అమలైన ప్రజా సంక్షేమ పథకాల గురించి వార్డు ప్రజలకు వివరించి చైతన్యపర్చాలన్నారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, రేవంత్ సర్కార్ పరిపాలనకు చరమగీతం పడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పార్టీ గుర్తు లేని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా 40 శాతం పైగా గెలుపొందారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలు క్రమశిక్షణ, అంకితభావంతో అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు



# ఎట్టకేలకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్**

**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల కేంద్రంలో ప్రధాన రహదారి నుండి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం..ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కోటి 72 లక్షల నిర్మాణ వ్యాయంతో దాదాపు 18 నెలల క్రితం శంకుస్థాపన చేశారు.మొక్కుబడిగా ప్రధాన రహదారి నుండి అంగడి బజార్ వరకు సీసీ రోడ్డు పోసి వదిలేశారు.మిగతా రోడ్ అంతా తవ్వి గుంతల మయం చేసి కొన్ని నెలలుగా





వదిలేశారు.నిత్యం రహదారి గుండా వెళ్లే ప్రయాణికులు అవస్థలకు గురైన విషయం తెలిసిందే..కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా..ప్రభుత్వ వైఫల్యమా..అని గమనించిన స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ చొరవ తీసుకొని ప్రభుత్వ అధికారులకు.స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి వీలైనంత తొందరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో మాట్లాడి అదనంగా మరో 63 లక్షల రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. మొత్తంగా 2.35 లక్షల రూపాయల తో రోడ్డు సమస్యను తీర్చిన ఎమ్మెల్యేకు అఖిలపక్ష నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు,మాజీ ఎంపీటీసీ యాస కవిత,అఖిలపక్ష నాయకులు కోరే బిక్షపతి,యాస ఇంద్రారెడ్డి,బొబ్బల ఇంద్రారెడ్డి,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్,గుండెగాని సత్తయ్య,బండారి సత్యనారాయణ,లోడి వెంకటయ్య,వార్డు మెంబర్లు గడ్డం సతీష్ గౌడ్,బూడిద శేఖర్ గౌడ్,పైల్ల ప్రసన్న ప్రశాంత్,రాగటి మత్స్యగిరి,గట్టు విశాల్, కూరెళ్ళ అనిల్,వివిధ పార్టీల నాయకులు నోముల యాదగిరి,రంగ శ్రీను,లోడి మధు,కొమరాజుల శ్రీను,ఎలగందుల మల్లయ్య,బండారి సాయి, రాగటి శ్రీను,కాంట్రాక్టర్ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉంటా... ఆదరించండి

**4వ వార్డు బిజెపి అభ్యర్థి నౌసు దాసు**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** చిన్నప్పటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉన్న, తనకు కౌన్సిలర్ గా అవకాశం ఇస్తే ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో గల ఆదర్శనగర్ కాలనీ, వెంకటరమణ కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని 4 వ వార్డు బిజెపి అభ్యర్థి నౌచు దాసు ఓటర్లను కోరారు. శనివారం ప్రచారంలో భాగంగా నౌసు దాసు ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాను చిన్ననాటి నుంచి ప్రజలతో మమేకమై ఉంటున్న విషయం ప్రజలకు తెలుసన్నారు. అందరితో ఆప్యాయంగా ఉండే తనను కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. ఏళ్ల నుంచి బిజెపికి సేవ చేస్తున్నానని, నమ్మకంతో పార్టీ తనకు సీటు ఇచ్చిందని తెలిపారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో తాను అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఏ సమస్య వచ్చినా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని చెప్పారు.

## అధికార పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుంది

**19 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ ఫెరోజ్‌ను గెలిపించండి**

**అబ్దుల్లాపూర్మెట్ మండలం మాజీ ఎంపీపీ బూర మహేందర్ గౌడ్**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మహమ్మద్ ఫెరోజ్ కు మద్దతుగా శనివారం రోజు ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్న అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మహమ్మద్ ఫిరోజ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

హస్తం గుర్తుకు ఓటు వేద్దాం రంగన్న నాయకత్వం లో ఇబ్రహీంపట్నం రూపురేఖలు మారుద్దాం అధికార పార్టీకి ఓటేదాం అభివృద్ధికి బాటేద్దాం హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరుతున్నారు. ఈ ప్రత్యేక ప్రచారం స్థానిక ప్రజల్లో మంచి స్పందనను పొందారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తాళ్ల మహేష్ గౌడ్, సుబ్బురు మల్లికా పాండు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమలం పువ్వు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి

**ఇబ్రహీంపట్నం 5వ వార్డు బిజెపి అభ్యర్థి చెరుకూరి మనీషా సురేష్**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** వార్డు ప్రజల కోరిక మేరకే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని.. కమలం పువ్వు గుర్తుపై ఓటేసి తనను ఆశీర్వదించాలని ఇబ్రహీంపట్నం ఐదవ వార్డు బిజెపి అభ్యర్థి చెరుకూరి మనిషా సురేష్ కోరారు. చిన్నప్పటి నుంచి బిజెపి పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నానని, ప్రస్తుతం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిజెపి ఉపాధ్యక్షురాలుగా పని చేస్తున్నానని ఆమె అన్నారు. శనివారం వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మహిళలు, యువకులు ఎక్కువ సంఖ్యలో ఆమే వెంట కదిలారు. తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధిలో వార్డును అగ్రమిగా తెలుపుతానని అన్నారు. సమస్య ఏదైనా ముందుండి పరిష్కరిస్తానని తెలిపారు. మొదటిసారి ఎన్నికల్లో మీా ముందుకు వస్తున్నానని.. ఇంటింటికి తాగునీరు, వార్డులో మిగిలిపోయిన సిసి రోడ్ల నిర్మాణం చేయడంతో పాటు వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు. పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతానన్నారు.

## ఏసీబీ వలలో కొత్తగూడెం ఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఎట్టకేలకు పరారీలో ఉన్న కొత్తగూడెం ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణిని అదుపులోకి తీసుకున్నారు.ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విశాఖపట్నంలో ఆమెను పట్టుకుని అరెస్టు చేసింది.అధికారుల వివరాల ప్రకారం, టన్నుకు రూ.90 చొప్పున మొత్తం రూ.28 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రేంజర్ రాజేందర్, మధ్యవర్తి గోపాలకృష్ణ ద్వారా రూ.3.50 లక్షలు తీసుకుంటున్న సమయంలో, జనవరి 3న అన్నపురెడ్డిపల్లి మండలం సీతాయిగూడెం గ్రామంలో ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు.ఈ కేసులో భాగంగా రేంజర్ రాజేందర్‌ను ఇప్పటికే హైదరాబాద్లో అదుపులోకి తీసుకున్న ఏసీబీ, అప్పటి నుంచి పరారీలో ఉన్న డివిజనల్ మేనేజర్ శ్రావణిపై నిఘా కొనసాగించింది. ఆమె విశాఖపట్నంలో ఉన్నట్లు గుర్తించిన అధికారులు అక్కడే అరెస్టు చేశారు.అరెస్టుకు ముందు ముందస్తు బెయిల్ కోసం శ్రావణి పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెను ఏసీబీ కోర్టు ముందు హాజరుపరిచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ లంచం కేసు అటవీ అభివృద్ధి సంస్థలో తీవ్ర సంచలనం సృష్టించింది.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ దేవీ భూదేవీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** హఫీజ్ పేట్ శివాలయం,వెంకటేశ్వర ఆలయంలోహఫీజ్ పేట్ వాస్తవ్యులు నిమ్మల అరుణ వేణుగోపాల్ పటేల్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో నిమ్మల రామకృష్ణ గౌడ్ దంపతులు, నిమ్మలఆనంద్ కుమార్ గౌడ్ దంపతులు పాల్గొన్నారు. 8వ తేదీ ఆదివారం రోజున హఫీజ్ పేట్ ఆలయం లో 7.30 ని. లకు ద్వారాతోరణ పూజ, ధ్వజకుంభ ఆరాధన, మూలమంత్ర సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి హోమం, నిత్యపూర్ణాహుతి, బలిహరణం.

ఉ 10.30 ని.లకు శ్రీ శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి తిరుక్కల్యాణ మహోత్సవం (అన్నదానం) జరుగును.

09-02-2026సోమవారం రోజున సా? 6.00 గం. లకు శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం, ద్వారాతోరణ పూజ, చతు: స్థానార్చన, శ్రీ సుదర్శన నారసింహ హోమం, బలిహరణం, తీర్థప్రసాదగోష్ఠి.

ఉ? 9.00 గం. లకు చతు: స్థానార్చన, మూర్తికుంభ ఆరాధన, మూలమంత్ర సహిత శ్రీ రామరక్షాహోమం, మహా పూర్ణాహుతి, యాగ బలిహరణం, కలశ ఉద్వాసన, కుంభప్రోక్షణ, చక్రస్నానం, తీర్థప్రసాదగోష్ఠి.

సా॥ 6.00 గం. లకు శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం, శ్రీ విష్వక్సేనపూజ, దేవతోద్వాసన, ద్వాదశ ఆరాధన, శ్రీ పుష్పయాగం, సప్తావరణపూజ, వేద ఆశీర్వచనం, అర్చక ఆచార్య సన్మానం, తీర్థప్రసాదగోష్ఠి.

కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి సేవలో తరించి శ్రీ శ్రీనివాసుని అనుగ్రహం పొందగలరు.ఈ కార్యక్రమములు ప్రసాద్, సాయి పండితుల ఆధ్వర్యంలో నిర్వహించబడును.



08-02-2026 మ? 12.00 గం. లకు అన్నసమారాధన జరుగును. ఈ కార్యక్రమంలో భక్త మహాశయులు పాల్గొని స్వామివారి కృపా కటాక్షాల కి పాత్రులు కావాలని మనవి చేశారు.

ఈ కళ్యాణమును జరిపించువారు శ్రీమతి, శ్రీ నిమ్మల అరుణ వేణుగోపాల్ పటేల్ వారి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ ఓల్డ్ హాఫీజ్ పేట్ వారి సంయుక్త అద్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# రైతు వ్యతిరేక విధానాలపై ట్రంప్ మోడీ దిష్టిబొమ్మల దగ్ధం

**అమెరికాతో వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి: ఏఐకేఎంఎస్**

**వ్యవసాయ దిగుమతి సుంకాల రద్దు రైతాంగానికి మరణ శాసనం**

**దేశీయ రైతులను నష్టపెట్టే ఒప్పందాలకు తక్షణమే స్వస్తి పలకాలి**

**విదేశీ దిగుమతులతో రైతుల గిట్టుబాటు ధరలకు గండి**

**వాణిజ్య ఒప్పందం అమలయితే రైతు ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం**

**రైతాంగానికి మద్దతు ధరలు భరోసా కల్పించే విధానాలు అమలు చేయాలి**

**అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బొడ్డు శంకర్**



**నాగారం అక్షిత న్యూస్ :** వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో మండల పరిధిలోని డి కొత్తపల్లి పరిధిలో యానాల చంద్రారెడ్డి నగర్ వద్ద సూర్యాపేట, జనగాం ప్రధాన రహదారిపై శనివారం ఉద్రిక్త నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బొడ్డు శంకర్, డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య లు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై సుఖాలను పూర్తిగా రద్దుచేస్తూ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత వ్యవసాయ రంగానికి, ముఖ్యంగా రైతాంగానికి మరణ శాసనంతో సమానం అని విమర్శించారు. దేశీయ రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించని పరిస్థితులు విదేశీ వ్యవసాయ ఉత్పత్తులను సుఖాలు లేకుండా దిగుమతి చేసుకునే విధానం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కేంద్రంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధానాలను అమలు చేస్తూ రైతులను, వ్యవసాయ కూలీలను పూర్తిగా విస్మరిస్తోందని ఆరోపించారు. ఈ వాణిజ్య ఒప్పందం అమలులోకి వస్తే దేశవ్యాప్తంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతుల జీవనాధారాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం, పగుల జాతి కంపెనీల ప్రయోజనాలకి పెద్దపీటవేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అమెరికాతో చేసుకున్న వ్యవసాయ వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని, దేశీయ రైతులను రక్షించే విధంగా దిగుమతి సుంకాలను కొనసాగించాలని, రైతాంగానికి మద్దతు ధరలు, భరోసా కల్పించే విధానాలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బయ్యం లింగయ్య, మాజీ సర్పంచ్ యానాల సుధాకర్ రెడ్డి, డి. కొత్తపల్లి సర్పంచ్ దోమలపల్లి సంధ్య గోవర్ధన్, ఏషబోయిన లింగయ్య, భూషబోయిన రమేష్, అమృతయ్య, సంజీవ్, కలింగం, జానయ్య, భాస్కర్, విక్రమ్, సోమయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్రిపెల్లి వీరయ్య భౌతికాయానికి శ్రద్ధాంజలి ఘటించిన ఎంపీడీవో ఎ. భీంసింగ్

**అంత్యక్రియల నిమిత్తం రూ.10,000/-అందజేసిన సర్పంచ్ గుగులోతు రవీందర్ నాయక్**

**ఏళ్ల తరబడి గ్రామానికి సేవలు అందించిన నిబద్ధతగల కార్మికుడిని కోల్పోయిన గ్రామపంచాయతీ**

**అనారోగ్య కారణాలతో వీరయ్య మృతి ప్రతి ఒక్కరిని కలచివేసిన విషాదఘటన**

**మృతుని కుటుంబానికి ప్రభుత్వం ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది**

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. భీంసింగ్**

**గ్రామపంచాయతీ ఒక నిబద్ధతగల కార్మికుడిని కోల్పోయింది**

**గ్రామ సర్పంచ్ గుగులోతు రవీందర్ నాయక్**



నాగారం అక్షిత న్యూస్ : మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామపంచాయతీ వర్కర్ మల్రిపెల్లి వీరయ్య మృతి ఎంపీడీవో ఎ. భీంసింగ్ మరియు గ్రామ సర్పంచ్ గుగులోతు రవీందర్ నాయక్ మృతుని భౌతికాయానికి పుష్పమాలలతో ఘనంగా శ్రద్ధాంజలి. గ్రామపంచాయతీ సిబ్బంది గా ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ, గ్రామ ప్రజల నిత్య అవసరాలకు నిరంతరం సేవలు అందించిన మల్రిపెల్లి వీరయ్య శుక్రవారం అనారోగ్య కారణాలతో అకాలంగా మృతి చెందడం ప్రతి ఒక్కరిని కలచివేసింది. ప్రజలకు అందుబాటులో ఉండే పంచాయతీ సిబ్బందిగా, బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకున్న వీరయ్య మృతి వార్త గ్రామమంతా తీవ్రగ్భ్రాంతికి గురిచేసింది. విషయం తెలుసుకున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎ. భీంసింగ్ లక్ష్మాపురం గ్రామానికి విచ్చేసి, మృతుని భౌతికాయానికి పుష్పమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్ట సమయంలో ప్రభుత్వం, గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామపంచాయతీ తరపున మృతుని అంత్యక్రియల నిమిత్తం రూ. 10,000/-ఆర్థిక సహాయాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు రవీందర్ నాయక్ మరియు ఎంపీడీవో ఎ. భీంసింగ్ చేతుల మీదుగా మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన మల్రిపెల్లి వీరయ్య కుటుంబానికి ప్రభుత్వపరంగా వర్తించే అన్ని రకాల సదుపాయాలు, సహాయాలు అందేలా సంబంధిత శాఖల ద్వారా చర్యలు తీసుకుంటామని స్పష్టంగా తెలియజేశారు. మల్రిపెల్లి వీరయ్య అకాల మృతి లక్ష్మాపురం గ్రామపంచాయతీకి తీరని లోటు అని అన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుండి పనిచేస్తూ, ముఖ్యంగా శు భ్రత, పరిశుభ్రత నిర్వహణ, పారిశుద్ధ్య పనులు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంతో చురుకుగా వ్యవహరించిన వ్యక్తిగా ఉన్న వీరయ్య అని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడంలో తన వంతు పాత్రను నిబద్ధతతో నిర్వర్తించిన వీరయ్య సేవలు లక్ష్మాపురం గ్రామం ఎప్పటికీ మరిచిపోదని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది మాత్రమే కాకుండా, గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా, సమస్య ఏదైనా సరే వెంటనే స్పందించే స్వభావం కలిగిన ఉద్యోగిగా మల్రిపల్లి వీరయ్య ప్రత్యేక గుర్తింపు పొందాలని తెలిపారు. ఆయన మరణంతో గ్రామపంచాయతీ ఒక నిబద్ధత కలిగిన కార్మికుడిని కూలిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు రవీందర్ నాయక్, ఉపసర్పంచ్ గండేల లలిత రాములు, గ్రామపంచాయతీ కార్యదర్శి బి. గోపి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండెల ఉపేందర్, మాజీ ఉప సర్పంచ్ తడకమల్ల నాగమల్లయ్య, మాజీ అధ్యక్షులు ప్రస్తుత వార్డు మెంబర్ మల్లెపాక వెంకటయ్య, మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెపాక యాకయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్పలపెల్లి ముత్తయ్య, శాగంటి అంజయ్య, పొదిల రామ్మూర్తి, ఉపాధి హామీ మేట్ మల్లెపాక గిరిబాబు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్, అక్షిత బ్యూరో: ఫిబ్రవరి 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి. సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026?28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఓరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు.

యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు మాత్రమే సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముమ్మర ప్రచారంతో ప్రత్యర్థులకు దడ పుట్టిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మట్ట వెంకటయ్య గౌడ్

**19వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మహమ్మద్ సోఫీ**



నాగర్ కర్నూల్ , అక్షిత ప్రతినిధి: సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకే మా ఓటు అంటున్న సుభాష్ నగర్ కాలనీ 19వ వార్డ్ ప్రజలు గత ప్రభుత్వం లో డబ్బున్న వాళ్ళకే డబల్ బెడ్ రూమ్ లో వచ్చాయని,నిరుపేదలకు రాలేదని ఈసారి కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడికి ఇచ్చిందని.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మా కాబోయే కౌన్సిలర్ 19వ వార్డు సోఫీ అని ముందే తీర్పు ఇస్తున్న సుభాష్ నగర్ కాలనీ 19 వ వార్డు ప్రజలు× ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపిరెడ్డి లక్ష్మి రామిరెడ్డి నాయకురాలు రెహానా బేగం నాయకులు తయ్యూబ్, అలి, ఖయ్యాం, జాకీర్, శ్రీను, జమీల్, మౌలు, రషీద్, బాబా ,ఇర్ఫాన్, గొడుగు చంద్రశేఖర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు రక్షణగా సీసీ కెమెరాలు

**పాఠశాల భవనంకు పెయింటింగ్స్**

**మౌలిక వసతులు కల్పించిన దాతరంగినేని విజయ్**



నాగర్ కర్నూల్ , అక్షిత ప్రతినిధి: బల్మూరు మండలం జినకుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేకపోవడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ గ్రామనికి చెందిన మాజీ పోలీస్ అధికారి శ్రీ శ్రీపతిరావు కుమారుడైన రంగినేని విజయ్ ని సంప్రదించ గా వారు సానుకూలంగా స్పందించి పాఠశాలకి సీసీ కెమెరాలు, పాఠశాలకి పెయింటింగ్స్, విద్యార్థులకు బాత్రూమ్స్, టీచర్స్ కి రెస్ట్ రూమ్స్ కట్టియడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలకి సహకరించిన రంగినేని విజయ్ ని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సువర్ణ, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ విష్ణుమూర్తి, గ్రామ పెద్దలు భూపతిరావు ఉపాధ్యాయులు శ్రీనివాస్, బాలమణి, సుస్మిత, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ , అక్షిత బ్యూరో: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం పరిశీలించారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ తనిఖీలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## 24వ వార్డు ప్రచారంలో వెల్లు విరిసిన అభ్యర్థుల ఆత్మీయత

### ఒకే వార్డు ప్రచారంలో ఇద్దరు అభ్యర్థుల ఆలింగనం..



**కోదాడ అక్షిత ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోటాపోటీగా ప్రచారం కొనసాగిస్తున్న అభ్యర్థులు తమ ఆప్యాయతను చాటుకున్నారు. 24వ వార్డు గులాబీ అభ్యర్థి గట్ల కోటేశ్వరరావు, హస్తం గుర్తు అభ్యర్థి చలపాటి శివకృష్ణ స్టీల్ షాప్ యజమాని ప్రచారంలో ఒకరికొకరు ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆత్మీయంగా కౌగిలించుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఎన్నికలు కేవలం ఐదేళ్ల కోసమేనని, స్నేహబంధం శాశ్వతమని వారి తీరు నిరూపించింది. వీరితో పాటు పక్కనే ఉన్న 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి వాడపల్లి రంగమ్మ కూడా సరదాగా గడిపారు. ఈ దృశ్యాన్ని చూసిన వార్డు ప్రజలు “రాజకీయాలంటే ఇలా ఉండాలి” అంటూ ప్రశంసించారు.అనంతరం ఎవరి ప్రచారంలో వారు నిమగ్నమయ్యారు....

## ఓలా,ఉబర్,రాపిడో టాక్సీ డ్రైవర్ల నిరసన..

### సంపూర్ణ మద్దతు ప్రకటించిన సిఐటియు





**మేడ్చల్,అక్షిత బ్యూరో:** కుత్బుల్లాపూర్,నియోజకవర్గ కొంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్ లో ఓలా,ఉబర్,రాపిడో,టాక్సీ డ్రైవర్లు చేస్తున్న సమ్మెకు దుండిగల్ మండల సిఐటియు కార్యదర్శి బొడిగే లింగ స్వామి సంపూర్ణ మద్దతు ప్రకటించారు ఈ కార్యక్రమం లో ఓలా ఉబర్ , రాపిడో టాక్సీ డ్రైవర్లకు కనీస ధర చెల్లించడంలో ఆయా సంస్థలు మోసపూరితమైన కుట్ర చేస్తున్నాయని, ప్రజల దగ్గర నుండి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నా ప్రతీ రోజు ఎండా, వాన, చలి అని కూడా చూడకుండా రేయింబవళ్ళు కష్టపడి వాహనాలు నడిపిస్తున్న డ్రైవర్లు కనీసం వాహనాల ఈఎంఐ లు కూడా చెల్లించలేని స్థితిలో ఉన్నారని, కుటుంబాలు గడవక వేరే మార్గం లేక వాహన దారులు నిత్యం శ్రమ పడుతున్నా కనీస ఆదాయం కూడా రాక వాహనాలు నడపలేక, అమ్ముకోలేక, అయోమయ పరిస్థితి ఏర్పడిందని, కార్పొరేట్ సంస్థల కుట్రల వల్ల రాష్ట్రంలో ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ప్రభుత్వం తమకు పట్టనట్టు, వ్యవహరించడం సరికాదని, తెలంగాణ రాష్ట్రంలో ఈ ఓలా, ఉబర్, రాపిడో వంటి అప్లికేషన్లు అన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక అప్లికేషన్ ఏర్పాటు చేసి ఈ అన్నీ యాప్ లను నియంత్రించి ఈ వేదికగా ఉపాధి పొందుతున్న ఓలా, ఉబర్, రాపిడో టాక్సీ డ్రైవర్ లకు రేట్ కార్డులను ఏర్పాటుచేసి కనీస ఛార్జీలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈ నెల 12వ తేదీన లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికుల హక్కులని కాపాడాలని జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు

ఈ కార్యక్రమంలో నగరంలో వివిధ ప్రాంతాలకు చెందిన టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు..

# కాంగ్రెస్‌తోనే పట్టణ ప్రగతి

### గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మిర్యాలగూడ మున్సిపాలిటీలోని 42, 43, 44, 48, 27, 28, 24, 1, 2, 13 వార్డులలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు



వేయమని విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసి మనకి అప్పగించారు ఐనా కూడా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు నుంచి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూ, నిరుపేదలకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు.

ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమాలను పేదలకు అందిస్తామన్నారు.

ప్రతిఒక్కరు మిర్యాలగూడ మున్సిపాలిటీలోని 48 వార్డులలో అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యుల వ్వాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించండి

### సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి





**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామ రైతులు గత కొన్నాళ్ల నుండి లో వోల్టేజ్ సమస్యతో రైతులు బాధపడుతున్న విషయం గమనించి సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని లో వోల్టేజ్ సమస్య వల్ల బావి బోరు మోటర్లు.. లో వోల్టేజ్ తో విద్యుత్ అంతరాయం కలిగినప్పుడల్లా మోటర్లు కాలిపోతున్నాయి..మరమ్మత్తులు చేయించలేక రైతులు అప్పుల ఊబిలో..కూరుకుపోతున్నారు.గ్రామంలో ఉన్న సమస్యపై స్పందించి వెంటనే లో వోల్టేజ్ సమస్యను జిల్లా డిఈ మల్లికార్జున్ దృష్టికి తీసుకెళ్లి చాడా ముత్తిరెడ్డిగూడెం ప్రిడర్ నుండి వచ్చే విద్యుత్ కనెక్షన్ వల్ల అంతరాయం ఏర్పడుతుందని. గ్రామంలో ఉన్న కుండీలకు సరైన హెర్థింగ్ లేక స్ట్రీట్ లైట్స్ మెయిన్ వైర్లపై లోడ్ పడి కాలిపోవడం జరుగుతుంది.సర్వేపల్లి లో సొంతంగా ఒక ఫ్రీడర్ ఏర్పాటు చేయాలని ఆత్మకూర్ నుంచి కలెక్షన్ ఇవ్వాలని డిఇ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఆయన వెంటనే స్పందించి సర్వేపల్లి గ్రామానికి వచ్చి సమస్యను పరిశీలించి లో వోల్టేజ్ సమస్య మళ్లీ పునరావృతం కాకుండా పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ప్రవీణ్ కుమార్.ఉప సర్పంచ్ ఏశ బోయిన వెంకటేశం,గ్రామ శాఖ అధ్యక్షుడు ఏశబోయిన రవి,వార్డు మెంబర్ కొమ్ము స్వామి,మల్లెల సిద్ధులు దంతూరి విజయ్,కారోబార్ పంది స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ప్రముఖుల చిత్రపటాల బహూకరణ



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ తల్లిదండ్రులు కీర్తి శేషులు ఎలగందుల లక్ష్మీ దత్తాద్రి దంపతుల ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు హాజరై కీర్తి శేషులు ఎలగందుల లక్ష్మీ దత్తాద్రి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కీర్తి శేషులు ఎలగందుల లక్ష్మీ దత్తాత్రి దంపతుల కుమారుడు,శ్రీనివాస్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా..జాతీయ నాయకుల చిత్ర పటాలను పద్మశాలి జాతి రత్నం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ,వీరనారి చాకలి ఐలమ్మ,ప్రొఫెసర్ జయ శంకర్,ప్రముఖ కవి కాళోజీ, మహాత్మా గాంధీ,నెహ్రు, సుభాష్ చంద్రబోస్,సర్దార్ వల్లభాయ్ పటేల్,జ్యోతిరావు పూలే,సావిత్రి బాయి పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పద్మశాలీల కుల ఆరాధ్య దైవం శివ భక్త మార్కండేయ చిత్ర పటాలను పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు కి అందజేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు రచ్చ గోవర్ధన్,గర్దాస్ లింగయ్య,సుల్తాన్ పురుషోత్తం,నోముల యాదగిరి,రచ్చ జ్ఞానేశ్వర్, ఎలగందుల మల్లయ్య, పద్మశాలి సంఘం నాయకులు బోడ యాదగిరి,బిక్షపతి చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.